20 పేజీలు సంపుటి 2 సంచిక 21 (16వ సం॥ ప్రచురణ) (పక్ష పత్రిక) మార్చి 1 '72 60 పైసలు

కాగడా

* శోభన్‌బాబుకు నాగేశ్వరరావు హెచ్చరిక
* సినిమాల్లో సెక్సు: శ్రీమతి జమున కంటుగింపు
* ఆరు పేజీల జవాబులు : అవీ యివీ అన్నీ :
* పరకాయ ప్రవేశం : జ్యోతిలక్ష్మితో సరదాలు :
* దేవదాసు:ప్రేమనగరు:ఎడిటోరియల్ కామెంట్
* ఆచూకీ తెలియని ప్రత్యేక విలేఖరి వార్తలు



ఎడిటర్స్ మెయిల్

కె. యస్. రావు, రాజోలు.
తను సెక్సీగా వేషాలు వెయ్యననీ తన చిత్రాల్లో తక్కిన ఆర్టిస్టుల చేత అలాటి వేషాలు వేయించే నిర్మాతల్ని కూడా తను హెచ్చరించి అదుపులో ఉంచుతున్నాననీ అన్నది శ్రీమతి జమున నెల్లూరు 'నెప్జా' నాటక కళాపరిషత్తు సందర్భంగా వచ్చి నప్పుడు ప్రసంగిస్తూ. మీ వాఖ్య?

ప్రముఖ తారలు కొందరు రకరకాలుగా నిర్మాతల నాశనానికి ఎంతగా తలబడుతున్నారో అందుకా ప్రసంగం ఒక ఉదాహరణ! అదీ ఆవిడ చెప్పింది నిజమైతే! "శ్రీమంతుడు" లో శృంగార కాండని అదుపులో పెట్టలేక పోయిందెందుచేత పాపం!! నాగేశ్వర్రావు దగ్గర తన పప్పులు ఉడకలేదా!!

జమున సెక్సీగా నటిస్తే చూడాలని ఉంది. ఇంక ఆమె అలా కనిపించదని నిరాశ చేసుకోవచ్చా?

ఎందుకు కనిపించదు? శ్రీమంతుడు లోనూ తాసిల్దారుగారమ్మాయిలోనూ ఆవిడా చూపించింది రకరకాల కోణాల్లోంచి తనకున్న సరుకంతా! రాగా పోగా బట్ట విప్పెయ్యలేదు. కొంత మంది విప్పకుండా ఉన్నంత వరకే బాగుంటారు! ఆమెను అంతవరకే చూసి తక్కింది ఊహించుకోవడం మీ బాధ్యత!

యం. సి. హెచ్. రెడ్డి, తిరుపతి.
శ్రీ డి. ఎల్. నారాయణ ఏం చేస్తున్నారు?

ఇంక వీళ్ళ కెలాటి సినిమా తియ్యాలా అని మీ గురించే ఆలోచిస్తున్నారు।

శర్మాజీ! తమది...."రైతుకుటుంబమా?"

కాదు. యెప్పటికీ కోరుకోను కూడా. పుట్లకొద్దీ పండించుకుంటున్నా ఎండి పోయినట్లుండే ఆడపిల్లలుండే కొంపలు రైతు కొంపలే అయితే యీ జన్మలో కోరుకోను!!

ఎస్. ఆర్. అవధాని, రాజమండ్రి.
జయలలిత ఎలా ఉంటుంది మీకు?

గారెకు మధ్యలో చిల్లివుంటేనే అందం. అది లేకపోతే వడ అవుతుంది. సరిగ్గా ఉడకని"మసాలావడ"లా తయారైంది ఇప్పుడు! నా కిష్టం ఉండదు!

టి. వెంకటేశ్వర్లు, బాపట్ల.
సినిమాల్లో చేరాక చాలామంది పేర్లు మార్చుకుంటున్నారు. కారణం?

తల్లిదండ్రు లనబడే వాళ్ళ మీద కక్ష!

అనుకోకుండా మీకు 10 లక్షలు లాటరీలో వస్తే ఏం చేస్తారు?

బట్టవిప్పి గంతులేసే సినిమా ఆడపిల్లలకు కనీసం సిగ్గు బిళ్ళలుచేయిస్తాను. తక్కింది నాగేశ్వర్రావుకు కొత్తగా ముందుకొచ్చిన పునర్వ్యౌవనానికి పొన్నేయించుకోమని ప్రధాని యిందిరా గాంధీని రావించి సత్కార సభలో సమర్పిస్తాను!

ఎం. గోపీనాథ్, ఆదోని.
మొనగాడొస్తున్నాడు జాగ్రత్తలోరాజసులోచన పదహారేళ్ళ పడుచుపిల్లగా కనిపిస్తుందని వ్రాశారు. మీ కళ్ళజోడుకు పవరు తగ్గిందేమో కాస్త చెక్ చేయించుకుంటారా?

మోసగాళ్ళకు మోసగాడు సినిమాకు యింట్రవెల్ తర్వాతకూడా బుకింగ్ ఓపెన్‌చేసి ఉంచేవారు ధియేటర్లవారు. అప్పుడు టిక్కెట్లు కొనుక్కుని లోపలకు వెళ్ళి ఆమె మూడునిమిషాల డాన్సూ అయిపోగానే వెళ్ళిపోయిన వేలాది ప్రేక్షకుల్ని నేను అనేక ధియేటర్లలో కళ్ళారా చూశాను! అటువంటి రాజసులోచన మొనగాడొస్తున్నాడు జాగ్రత్తలో అలా కనిపించిందంటే అదంతా శ్రీ వై. వి. రావు మహిమ! ఆమె లోటేమీ లేదు. నాగేశ్వర్రావు కన్న చాలా చిన్నదే యదార్థానికి!!

మీ మంజుల పేరులేకుండా మీ కలం నడవదు. ఆమెను తల్చుకోకుండా రాయలేరా?

నవ్వడంలో అరపెగ్గు పారబోసింది మీ ప్రశ్నవిని!.... ఏం ప్రశ్నండీ యిది....? సో సారీ!!

శ్రీ హేమాంబరదరరావు అదృష్టజాతకుడుతో అదృష్టం పోగొట్టుకుని తనకున్న సుభాషిణి ధియేటరు కూడా అమ్మేసుకుని చివరి కొక పత్రిక పెట్టుకోవలసిన దుస్థితిలో పడ్డారట?

పత్రిక పెట్టుకోవడం దుస్థితా? ఎవడండీ చెప్పాడు మీకు!!....అయినా ఆ పత్రిక ఆయనది కాదనీ—పెట్టుకున్న వాళ్ళకి సాయం చేస్తున్నారనీ విన్నాను. నమ్మండి!!

కె. తిరుపతయ్య-ఇల్లెందు.
కుటుంబనియంత్రణ గుర్తును కాగడాలో ప్రచురించి మీరు కూడా దేశానికి కొంత మేలు చెయ్యకూడదా?

గంటకొకరు వచ్చి నాకు చూపించి గుర్తుచేసి వెడుతూనే వున్నారు. దేశం మరచిపోతేగదా మనం గుర్తు చెయ్యడానికి!

ఇంతకీ....మీ మంజుల వయస్సు ఎంత?

రుచి ప్రధానంగాని ఎన్నాళ్ళారిందన్న ప్రశ్న రాకూడదు పూరగాయల విషయంలోనూ పులిహోర విషయంలోనూ! అత్తరువు సాయిబ్బులకు ఆర్రోజుల కోసారి అరవై రూపాయి లిస్తూనే వుంటుంది!

మీకు నచ్చిన ఒక అమ్మాయి ఎదురుపడితే ఏం చేస్తారు?



ఏం తింటుందో ఏం త్రాగుతుందో చె[illegible]ం హెలెన్ విషయంలో! మన చిన్నప్పట్నుంచీ యిలా తన సరుకుచూపిస్తూనే వుంది! పి. ఎన్. అర్ పిక్చర్సు'పిల్లా పిడుగా'లో నాజూకు సొగసుల్లో నీకున్న సరుకెంత అని ఛాలెంజ్ చేస్తుందట జ్యోతిలక్ష్మిని!!

ఎవరు మాత్రం ఏం చెయ్యగలరు దార్లో!!

శర్మగారూ! మీకూ మాకూ తేడా ఏమిటి?

మీరు ఒక్కొక్కరు ఒక్కొక్క మంజుల. అందర్నీ సంతృప్తి పరచడం అంత సాధ్యం కాదు. అయినా శక్తి వంచన లేకుండా యత్నిస్తూనే వున్నాను. ఇంక మీరూ మా మంజులా అంటారా పెన్నులో రెండుసార్లు యింకయిపోయినా.....యింకా........ యింకా అంటున్నారేగాని సానుభూతి కూడా లేదు! అంతే తేడా!

ఆర్. వి. శేషాద్రి-కర్నూలు.
కాంచనలో అందంలేదు. నటన పూజ్యం. మరి ఆమె కిన్ని ఛాన్సులు రావడానికి వి. మధుసూదనరావే కారణం అంటారు. నిజమేనా?

రైతు కుటుంబానికి దర్శకులు ఆయన కాదుగా! అలాటి వెన్ని లేవు ఆయన దర్శకులుగా లేనివీ ఆవిడ నటించినవీ! కాంచన అభ్యుదయానికి కారకులు శ్రీమధుసూదనరావూ(డి) శ్రీ నాగేశ్వర్రావూ! పరిశ్రమలో ఏ ఆడపిల్లలు పైకొచ్చినా వెనక్కిపోయినా వీరే కారకులు! కాంచన రంగులాగే యింగ్లీషు మాట్లాడ్డం కూడా చాలా బాగుంటుంది!

డి. సత్యనారాయణ-రామచంద్రపురం.
కాగడాకు ఓనరూ క్లీనరూ సప్లైయిరూ డిస్పాచరూ ఎడిటరూ అన్నీ మీరే అని వ్రాశారు ఒక సంచికలో. జాలిగా ఉంది. నేను మీకు సాయం చేస్తాను. ఆర్థికంగానూ పత్రికా నిర్వహణలోనూ కూడా. ఏమంటారు?

చెయ్యండి. పదివేలు పంపండి. నెలకు నూటికి రెండు రూపాయల వడ్డీ ప్రతి నెలా పంపించేస్తాను. అయిదేళ్ళకు 'అసలు' తీర్చేస్తాను. అభిమానం అలా చూపించండి. అంతేగాని వచ్చి నా నెత్తి మీద కూర్చోకండి! పార్ట్నర్‌షిప్ సినిమా కంపెనీల్లాగే కాగడా కూడా గాల్లో కలిసిపోతుంది ఎవరు నెత్తిని కూర్చున్నా!!


ఎడిటర్స్ మెయిల్

ఆర్. వి. శేషాద్రి-కర్నూలు.
వాణిశ్రీ రాజశ్రీ విజయశ్రీ అందరూ శ్రీలే. ఈ శ్రీలలో ఉండే తేడా పాడాలు చెప్పగలరా?

బొడ్డు దాచుకోకపోతే విజయశ్రీని అయిదు నిమిషాలు చూడగలం. ఏం దాచుకున్నా రాజశ్రీని రెండున్నర గంటలు ముచ్చటగా భరించగలం! ఒకేరోజు అయిదాట్లయినా చూడగలం వాణిశ్రీ విషయంలో! వాణిశ్రీ కులుకులో పలుకులో నడకలో నయగారంలో విరుపులో వూపులో క్షణానికో కొత్త అందం చూడగలం!

జ్యోతిలక్ష్మి ముఖంకంటె తొడలు బాగుంటాయి. విజయలలిత నోరు కంటె కళ్ళు బాగుంటాయి. కె. ఆర్. విజయ లావు కంటె పళ్ళుబాగుంటాయి. కృష్ణకుమారి ముక్కుకంటె సీటు బాగుంటుంది. మరి వాణిశ్రీ రాజశ్రీ జయలలితల్లో ఏం బాగుంటాయో చెప్పండి చూద్దాం!?

వాణిశ్రీకి నటన కంటె పైట బిగింపు పరవశింపజేస్తుంది. రాజశ్రీ రంగు కంటె ఒంగినప్పుడు బ్లౌజు బాగుంటుంది. జయలలిత విషయంలో ఏం చెప్పడానికీ ఏమీ కనబడ్డంలేదు! అన్నీ పూడిపోయాయి. కలిసిపోయాయి!



ప్రేమలో పడ్డ ఆడపిల్లకు శిరోజాల్లో వుంటుందట స్వర్గం! అక్కడ ఎంత గట్టిగా లాగి నొక్కితే అంతగా విప్పారతాయి ఆ కళ్లు! శోభన్‌బాబు ప్రేమలో కొన్ని కిటుకులు తెలుసుకున్నాడనడానికి 'అమ్మ మాట' లో వాణిశ్రీకి యిస్తున్న యీ కిక్ ముమ్మాటికీ చాలు! అందుకే అన్నాడు అక్కినేని ప్యూచర్ హీరో అని!



ఆ చెయ్యి పైకెత్తి ఒక వేలు కొంచెం వంచి తక్కినవి తెరచి చూపించే సంజ్ఞకు అర్థం ఏమిటో 'పిల్లా పిడుగా?' చూస్తేగాని చెప్పలేం! టమాటో పండులా నిగనిగలు తేరుతోంది రాను రాను విజయశ్రీ! నొక్కితే చితుకుతుందా అనిపిస్తోంది!!

పతివ్రతల పేర్లు పెట్టుకుని చెడకుండా ఉన్న తార లెవరో చెప్పండి!

పతివ్రితల్లో కూడా చెడిన వాళ్లున్నారు. అహల్య (గౌతముడి భార్య) తార (బృహస్పతి భార్య) తార (సుగ్రీవుడి భార్య)! వీళ్ళందరూ పతివ్రతల లిస్టులో వున్నవాళ్ళే. అందుచేత చెడిన వాళ్ళని విడదియ్యడం కష్టం. చెడనివాళ్ళకి కోపం రావచ్చు!!

ఎస్. టి. పి. ఆర్. ఆచార్యులు, తణుకు.
గత 15 వతేదీ కాగడా 16 వరకూ తణుకు చేరలేదు. కారణం?

నేను తణుకు వచ్చాను! అక్కడ నిర్మాత తోటసుబ్బారావుగారు కనుపించారు! ఒకగంట మనం బయట లేటు అంటే ఒకరోజు యిక్కడ లేటు అవుతుంది. అందుకే 15 న మీకు చేరవలసిన పత్రిక 16 న చేరింది! అంతే ఆ కథ!!

రిక్షారాముడులో మంజుల మత్తెక్కించింది. రిక్షాదగ్గర చీర చిక్కుకుపోయినప్పుడూ చీరలేకుండా వక్షోజాల పొంగులు చూపించినప్పుడూ మతిపోయింది. ఆ సమయంలో ఒక పీత గబగబా ఒక కన్నంలోకి దూరిపోయినట్టుకూడా చూపించారు. అలా ఎందుకు చూపించినట్టు? దర్శకుడి ఉద్దేశం?

ఆ పై పొంగులకు కూడా కంగారు పుట్టనివాళ్ళుంటే కనీసం పీత కన్నంలో దూరడం చూసైనా ఔట్ కాకపోరని! ఈ మధ్య మా మిత్రు డొకడు మద్రాసులో 12 బి. బస్సెక్కి అక్కడ తగిలిన కొంచెం తాకిడికే నీరు కారిపోయి నెక్స్టు స్టాపింగ్‌లో బస్ దిగి యింటికి పోయి బట్టలు మార్చుకుని మరో బస్సెక్కడం నేనెరుగుదును! ఇప్పటి కుర్రాళ్ళ బలహీనతల్ని బాగా ఉపయోగించుకోవడం తప్పితే మరో ఉద్దేశం ఉండి ఉండదు ఆ దర్శకుడికి!

పి. హరిప్రకాష్, తిరుపతి.
కాంతారావు క్రైయిమ్ పిక్చర్లు తీస్తుండడానికీ వాటిల్లో నటిస్తుండడానికీ కారణం?

పగ! కృష్ణమీద పగ!! కృష్ణ ఫోక్‌లోర్స్‌లో నటించి కాంతారావుబ్రతుకు కూడా చెడగొట్టాడానాడు! అందుచేత తను క్రెయిమ్స్‌లో నటించి ఒకటిరెండు త్వరలో విడుదలచేసి పారేసి కృష్ణ సంగతి తేల్చుకోదల్చుకున్నాడట యిప్పుడు!!

కె. వి. రమణమూర్తి, బిల్లమడ
సిగ్గులేని స్త్రీ, బ్రేకులు లేని బస్సు ఎక్కడికి చేరతాయి?

మొదటిది బ్రహ్మాండమైన బంగళాకీ రెండోది రౌరవ నరకానికీ!

నాగేశ్వర్రావు మంజుల ఈ యిద్దర్నో ఎవరో ఒకర్ని మీరు వదులుకోవలసివచ్చిందనుకోండి! ఎవర్ని ఒదులుకుంటారు?

నాగేశ్వర్రావుని!! మంజుల్ని ఒదులుకుంటే ఆమె ఆయన్ను వల్లోపడేసుకుని అతణ్ణి విరోధిని చెయ్యగలదు! ఎలాగూ ఒదులుకోవలసి వచ్చేది ఆయన్నే గనుక కనీసం మంజుల్నైనా దక్కించుకోవడం మంచిది కదూ!! ఒకానొకప్పుడు అలాటి పొరబాటే చేసి కృష్ణకుమార్నీ నాగేశ్వర్రావునీ యిద్దర్నీ పోగొట్టుకున్నాను!

KAGADA 1-3-'72 R. N. 8223/57 Regd. No.M. 7567 60 Ps.

కాగడా

- ★ బీదలపాట్లు రైతు కుటుంబం: సమీక్షలు
- ★ కన్నడంలో వచ్చిన వంశ వృక్ష: ఆదుర్తికి లేఖ:
- ★ రారాజు రంగారావుకు బహిరంగలేఖ:
- ★ 'అప్సర' ఓపెనింగ్ రోజున అక్కినేని ప్రసంగం
- ★ తాసిల్దారుగారబ్బాయికి శ్రీ అక్కినేని సలహాలు
- ★ పరకాయ ప్రవేశం: కాగడా సమీక్షలు:ఎన్నోఎన్నో..

